క్లుప్తంగా

విద్యార్థులకు పండ్లు పంపిణీ



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): మెట్టుగడ్డలోని అంధుల పాఠశాలలో శుక్రవారం జవహర్‌బాల్ మంచ్ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్. సుదర్శన్‌కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, టూత్ పేస్టులు, సబ్బులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బలగం నాగరాజు, కావాలి అశోక్‌కుమార్, సుభాష్‌చంద్రబోస్, మధుము దిరాజ్, బలగం కిశోర్, శ్రీకాంత్, ప్రసాద్, ప్రిన్సిపాల్ రాములు పాల్గొన్నారు.

సాందీపని ఆశ్రమానికి బియ్యం అందజేత



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): బండమీదిపల్లిలో ఉన్న సాందీపని ఆశ్రమానికి పాలమూర్ అభివృద్ధి ఫోరం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు, ఉద్యమకారుడు మున్నూర్ రవి అన్నారు. మన పాలమూర్ అభివృద్ధి ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం సాందీపని ఆశ్రమానికి బియ్యం, పండ్లు అందజేశారు. మైత్రి యాదయ్య, విశ్వనాథ్‌రావు, గాలి సుధాకర్, చింతకింది శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకటేష్, కుమార్, బాలగోపి, శివకుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

కల్తీ మద్యాన్ని అరికట్టాలి

ఉమ్మడి జిల్లాలో కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమాలను అరికట్టాలని మన పాలమూర్ అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు మున్నూర్‌రవి డిమాండ్ చేశారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తు శుక్రవారం కలెక్టర్ వెంకట్రావ్‌కు వినతి పత్రం సమర్పించారు.

8న ముగ్గుల పోటీలు

స్టేషన్ మహబూబ్‌నగర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన జిల్లా కేంద్రంలోని వైశ్య హాస్టల్ ఆవరణలో ఉదయం 9.30 గంటలకు మెగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వలకొండ చంద్రశేఖర్, వినోద్, కోశాధికారి రాంచంద్రయ్య, వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, ఎదిరే రాధిక, లావణ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

టీయూడబ్ల్యూజే ప్లీనరీ పోస్టర్ విడుదల



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): ఈ నెల 8, 9, 10వ తేదిలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే-143 ప్లీనరీని విజయవంతం చేద్దామని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ప్లీనరీకి చెందిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.

కరపత్రం..

మహబూబ్‌నగర్ రూరల్: మాలల చైతన్య సమితి ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు విడుదల చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్ సమీపంలో గల ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఉంటుందన్నారు.

దళితులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

హన్వాడ: ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అందులో భాగంగా దళితులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకే దళిత బంధును ప్రారంభించిందని యారోనిపల్లి సర్పంచ్ సుధారాణి పేర్కొన్నారు. గ్రామంలో దళితబంధు కింద యూనిట్లు పొందిన లబ్ధిదారులు పద్మమ్మ, రాములు, కళ్యాణిలు డైరీఫాం నెలకొల్పారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆధ్వర్యంలో కొత్త బోరు

దేవరకద్ర: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నీటి సౌకర్యం లేక పోవడంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్త బోరును వేయించారు. సర్పంచ్ కొండ విజయలక్ష్మీ, ఈవో సీత్యానాయక్‌లు బోరు పనులకు పూజలు నిర్వహించారు. రైతు వేదిక వద్దకు వచ్చే వారికి నీటి ఇబ్బందులు లేకుండా బోరు వేయిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ యశ్వంత్‌రావు, ఏఓ రాజేందర్ అగర్వాల్, నాయకులు జట్టి నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కుర్వ శ్రీను పాల్గొన్నారు.

సమస్యలపై స్కీం వర్కర్ల నిరసన

జడ్చర్ల: స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల పట్ల ఆయా ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరికి సమర్పించారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్

బాలానగర్: స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా విస్మరించిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ దేవేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సునీత, బాలామణి, కమల, రాజేశ్వరి, సంగీత, రమ, పారేశష, అలివేలు పాల్గొన్నారు.

నవాబుపేట: మండల పరిధిలోని గురుకుంటలో ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి నివాసం ఎదుట శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఎంపీపీకు వినతి పత్రం అందించి తమ డిమాండ్లు వివరించారు. కార్యక్రమంలో సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు కురుమూర్తి, నిరంజన్, వెంకటయ్య, సత్యం ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డాకుల: ఐసీడీఎస్, ఎండీఎంఎస్, ఎస్‌హెచ్‌ఎం తదితర స్కీంలలో పని చేస్తున్న వర్కర్లను రెగ్యూలర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో తహసీల్దార్ కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాలరాజు, సత్యమ్మ, అరుణ, శశికళ, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

చిన్నచింతకుంట: స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రాజుకుమార్ డిమాండ్ చేశాడు. శుక్రవారం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్కీం వర్కర్లతో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ సువర్ణరాజుకు వినతి పత్రం అందజేశారు.

హన్వాడ: అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఉపాధిహామీ, ఐకేపీ వీఏఓలకు ప్రభుత్వం కనీస వేతనం కింద రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు శుక్రవారం తహసీల్దార్ బక్క శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీ రహమాన్‌కు వినతి పత్రం అందజేశారు.

భూత్పూర్: సీఐటీయూ అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మధ్యాహ్న భోజనం చేసే కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం తహసీల్దార్ సీనియర్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ అధ్యక్షురాలు గౌసియా, ప్రధాన కార్యదర్శి కవిత, సెక్టార్ నాయకురాలు నాగమణి, సువర్ణ, లక్ష్మి, గ్రామపంచాయతీ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వెంకటేష్ భూత్పూర్ మండల అధ్యక్షురాలు మైబు, కార్యదర్శి జి.నారాయణ పాల్గొన్నారు.



అడ్డాకులలో తహసీల్దార్ కిషన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కిల్లె గోపాల్

యువత క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర/దేవరకద్ర రూరల్: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం కౌకుంట్ల మండల కేంద్రంలో బేరి నాగేందర్ స్మారక క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం, చురుకుగా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేసి విద్యార్థులు, యువత రాణించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యం ఉన్నా విద్యార్థులు చాల మంది ఉన్నారని, వారికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో బయటకు రాలేక పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రతి గ్రామంలో క్రీడ ప్రాంగాణాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడల్లో కూడ యువత రాణించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరును తేవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే క్రికెట్ ఆడి అందరిని అలరించారు. కార్యక్రమంలో చిన్నచింతకుంట ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర జెడ్పీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సుజాత సర్పంచ్ స్వప్న కిషన్‌రావు, ఉప సర్పంచ్ నర్సింలు, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, వెంకటేష్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, కొండారెడ్డి, కెబీఆర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, శివరాజు, భాస్కర్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.



కౌకుంట్లలో క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప ఆలయంలో పడిపూజలో భక్తులు

బాలానగర్: మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప ఆలయంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామి చిత్రపటంతోపాటు మంటపాన్ని ఆలయ కమిటీ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అయ్యప్ప స్వాములతోపాటు, ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప భక్తులు ఇరుముడితో తరలి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వాములు శ్రీను, మహేందర్ రెడ్డి, తిరుపతి తదిరతులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులు శుక్రవారం శబరి కొండకు తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన అయ్యప్ప స్వాములు మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను సాగనంపేందుకు వారి కుటుంబీకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

హన్వాడ: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ సంఘం నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు పేర్కొన్నారు. పీఆర్‌టీయూ సంఘానికి త్వరలో జరగనున్న అధ్యక్ష ఎన్నిక జరగనుందన్నారు. అందులో భాగంగా పీఆర్‌టీయూ రాష్ట్ర అభ్యర్థిగా గుర్రం చెన్నకేశవరెడ్డి గెలుపే ధ్యేయంగా ఆయన శుక్రవారం మండలంలోని సల్లోనిపల్లి, హన్వాడ, గొండ్యాల్, వేపూర్, మునిమోక్షం, చిన్నదర్పల్లి, కొత్తపేట ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడు గోపాల్‌గౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణగౌడ్, రఘురాంరెడ్డి, మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు మదన్, స్వామి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నర్సోజీ, కృష్ణయ్య, యాదయ్య, శివశంకర్, రఘురాంగౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మెరుగైన బోధన చేయాలి

నవాబుపేట: ఉపాధ్యాయులు నాణ్యత ప్రమాణాలు పాటించి బోధన చేయాలని విద్యాశాఖ ఆర్‌జేడీ విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని లింగంపల్లి, రేకుల చౌడాపూర్‌లలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో నిర్మించిన పాఠశాల అదనపు గదులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన విద్యాబోధన చేయాలని వివరించారు. శిక్షణలో నేర్చుకున్న వాటిని విద్యార్థులకు వివరించాలని ఆమె తెలిపారు. అలాగే చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట డీఈఓ రవీందర్, ఎంఈఓ రాజునాయక్ తదితరులు ఉన్నారు.



పరిశీలిస్తున్న ఆర్‌జేడీ విజయలక్ష్మి

క్యాలెండర్ ఆవిష్కరణ

మిడ్జిల్: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం దగ్గర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు రాజేందర్‌గౌడ్, మల్లయ్య, మోహన్, స్వరూపారాణి, నర్సింహులు, కృష్ణ, వసంత్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్రికెట్ టోర్నీ ప్రారంభం

హన్వాడ: మండల పరిధిలోని వేపూర్‌లో శుక్రవారం క్రికెట్ టోర్నీని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. యువకులు క్రికెట్ టోర్నీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారం రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో వివిధ గ్రామ క్రికెట్ టీంలు పాల్గొంటున్నాయన్నారు.

ఘనంగా రుద్రాభిషేకం

దేవరకద్ర: స్థానిక మండల కేంద్రంలోని వాసవీ కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అరుద్ర నక్షత్రం పురస్కరించుకుని స్పటిక లింగానికి ప్రదోషకాల రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం వాసవీమాతకు ప్రత్యేక పూజలు, అర్చన, మహా మంగళ హారతి ఇచ్చారు. మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.

బీజేపీ బూత్ కమిటీ సమ్మేళనానికి తరలిరండి

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో శనివారం జరిగే బూత్ కమిటీ సమ్మేళనానికి అన్ని మండలాల నుంచి బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తరలిరావాలని బీజేపీ నాయకులు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జీ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 119 నియోజవర్గాలలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఏర్పాట్ల పరిశీలన..

దేవరకద్రలోని శ్రీనివాస గార్డెన్‌లో శనివారం నిర్వహించే బీజేపీ బూత్ కమిటీ సమ్మేళన కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లను బీజేపీ నాయకులు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, రంగారెడ్డి, ఎగ్గని నర్సిములు, నంబి రాజు, అంజన్‌కుమార్‌రెడ్డిలు పరిశీలించారు.

పరామర్శ

నవాబుపేట: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ నస్కంటి వీరప్ప(52) మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింలు, ఎంపీపీ అనంతయ్య, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, సర్పంచ్ గోపాల్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఇందిరాదేవి, శ్రీనువాస్, కాంగ్రెస్ నాయకులు రంగారావు, బంగ్ల రవి, జహీర్, రాజేష్ తదితరులు పరామర్శించారు.

దుకాణదారులకు జరిమానా

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని బోయపల్లిగేట్, క్రిష్టియన్‌కాలనీ, మోతీనగర్‌లో శుక్రవారం మున్సిపల్ అధికారులు వివిధ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మోతాదు కలిగిన సుమారు పది కిలోల ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, పేపర్‌ప్లేట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నాలుగు దుకాణాలకు (ఒక్కో షాపు నుంచి రూ.వేయి) కలిపి రూ.4వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణికుమారి, సిబ్బంది నాగభూషణం, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

భూత్పూర్: మండలంలోని కప్పెటలో శుక్రవారం గ్రామానికి చెందిన 60 మందికి పైగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జీ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన కాశీశ్వర్, జగదేకర్, నరహరి, గోపాల్, సుధాకర్, మాదవరెడ్డి, జయపాల్‌రెడ్డి, సీతారెడ్డి చేరారు.

మద్యపాన నిషేధం అమలు చేయాలి

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీలో మద్యపాన నిషేధం అమలు చేయాలని జిల్లా గుడిసె వాసుల సంఘం అధ్యక్షుడు అయ్యన్న, ఎక్సైజ్ సీఐ బాలాజీకి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. యథేచ్ఛగా బెల్టు దుకాణాలు తెరవడంతో ప్రజలు మద్యానికి బానిసై పోతున్నారని, ఇళ్లు గుళ్ల చేసుకుంటున్నారని వినతిపత్రంలో పొందుపర్చారు. ఇప్పటికే మద్యం మత్తులో రాష్ట్రంలో అత్యాచారాలు, హత్యలు చోటు చేసుకున్న విషయాన్ని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

భూత్పూర్: సీఎం కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కప్పెటలో గ్రామానికి చెందిన 50 మందికి పైగా వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, సర్పంచ్ వేణుగోపాల్, ఉపసర్పంచ్ నర్సింహ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మధుసూదన్‌రెడ్డి

పాలమూరు: కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన పలువురు శుక్రవారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, లక్ష్మణ్‌యాదవ్, సిరాజ్‌ఖాద్రీ పాల్గొన్నారు.

రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాలమూరు: రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జనవరి 3 నుంచి ఖమ్మంలో ప్రారంభమైన బస్సు యాత్ర పలు జిల్లాలు తిరుగుతూ శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు వీరయ్య, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడారు. రవాణా రంగ కార్మికులను సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు మోటార్ వాహన చట్టం-2019లో సవరణలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కిల్లె గోపాల్, చంద్రకాంత్, కురుమూర్తి పాల్గొన్నారు.

అడ్డాకుల: రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కందూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన రవాణా కార్మికుల సంఘర్ష యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. రవాణా రంగ కార్మికులకు రూ.10లక్షల బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2019 మోటార్ వెహికల్ చట్టంలో మార్పులు తేవాలని కోరారు. పర్మిట్లకు అధిక చార్జీలు వసూలు చేయడంతో పాటు జరిమానాలు విపరీతంగా వేస్తున్నారని వాపోయారు. డ్రైవర్లకు నిలకడ లేకుండా డ్యూటీలు వేస్తున్నారని, ఆర్టీఏల ద్వారా అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్లను తెచ్చి డ్రైవర్లపై కక్షసాధింపుకు పాల్పడుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వివిధ యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

కమిషనర్‌కు సన్మానం



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీకి స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు రావడంతో రెవెన్యూ సిబ్బంది శుక్రవారం కమిషనర్ మహమూద్‌షేక్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా మార్చడంలో ప్రజల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. ఇలాగే పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శశిధర్, బిల్ కలెక్టర్లు శ్రీశైలం, మల్లిఖార్జున్, శ్రీనివాసులు, మల్లేష శివ, జ్ఞానేశ్వర్, జగన్, పాల జ్ఞానేశ్వర్, రమేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

నేడు పోలింగ్ బూత్ కమిటీ సమ్మేళనం

హన్వాడ: జిల్లా కేంద్రంలోని ఏఎస్‌ఎన్ గార్డెన్‌లో బీజేపీ నాయకుల పోలింగ్ బూత్ స్థాయి కమిటీ అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జీలతో పర్చువల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కొండా బుచ్చిరెడ్డిలు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అన్ని బూతుల అధ్యక్షులు, శక్తికేంద్రం ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కార్యకర్తలతో నేరుగా ఫోన్ ఇన్‌లో మాట్లాడన్నారన్నారు. కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

అర్హులకు పోస్టు ఇవ్వలేదని ధర్నా

జడ్చర్ల టౌన్: అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల్లో అర్హత ఉన్నప్పటికి అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చి అర్హులకు అన్యాయం చేశారంటూ శుక్రవారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండలంలోని ఉడిత్యాలకి చెందిన నిఖిత హెల్పర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోగా పదోతరగతిలో 5 పాయింట్లు ఉన్నప్పటికి ఆమెకన్నా తక్కువ పాయింట్లు ఉన్న వారిని ఎంపిక చేశారన్నారు. అలాగే మండలంలోని మూలస్తంభం తండాకు చెందిన వాణి టీచర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోగా 8పాయింట్లు ఉండగా తక్కువ ఉన్న వారిని ఎంపిక చేశారని ధర్నాలో ఆరోపించారు. ధర్నాకు స్పందించిన సీడీపీఓ మెహరున్నీసాబేగం దరఖాస్తులను పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. పరిశీలనలో కొన్ని ధృవపత్రాలు సరైనవి లేక పోవడంతో వారిని ఎంపిక చేయలేదని, ఇంకా ఏవైనా సందేహాలుంటే ఫిర్యాదు చేస్తే సెలక్షన్ కమిటీకి పంపిస్తానని ఆమె వివరించారు. ధర్నాలో కౌన్సిలర్ కుమ్మరి రాజు, నాగరాజు ఉన్నారు.



ధర్నా చేస్తున్న బాధితులు, బీజేపి నాయకులు

కల్యాణం.. కమనీయం

జడ్చర్ల టౌన్: పౌర్ణమి పురస్కరంచుకుని పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నిర్వహించిన లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కల్యాణం కనులపండువగా సాగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగించి కల్యాణకట్టపై ప్రతిష్టించి వేదపండితుల మంత్రోచ్చరణాలతో కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో నరహరి సురేంద్ర ఆచార్యులు, రఘురాజాచార్యులు, రాఘవేంద్రాచార్యులు, పాల్గొన్నారు. అలాగే మండలంలోని మీనాంబరం పర్శవేదీశ్వర స్వామి ఆలయంలో శివుడికి రుద్రాభిషకం, పూజలు జరిపించారు.

జడ్చర్ల: మండల పరిధిలోని ఆల్వాన్‌పల్లి గ్రామ సమీపంలో గల మీనాంబరంలో పౌర్ణమి వేడుకల సందర్భంగా శ్రీ పరుశవేదీశ్వరస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి రుద్రాభిషేకం, తదితర పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోపాల్, సభ్యులు బాల్‌లింగప్ప, శ్రీనివాసులు, పర్వతాలు, శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణంలో భక్తులు